జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 309 | హైదరాబాద్, ఆగష్టు 30 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## బహుజనుల కొరకు పోరాడుతున్న...

**అంబేద్కర్ టివి ఛానెల్ షేర్స్‌ను రిలీజ్ చేసిన కేంద్రమంత్రి అథవాలె**

# మాస్టర్ కీ (అంబేద్కర్ టివి) ఛానల్ కు చేయూత నివ్వండి






కేంద్ర మంత్రి రాందాస్ అథవాలె...



:హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ ఆశయాలతో రెండు తెలుగు రాష్ట్రాలలో 2014 లో మొదట స్నేహ క్లబ్ గా, ప్రారంభమై తదుపరి స్నేహ టివి ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక, మాస్టర్ కీ (అంబేద్కర్ టివి ) ఛానల్ ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రి రాందాస్ అథవాలే.సోమవారం బాగ్ లింగం పల్లి లోని సుందరయ్య విజ్ఞాన భవన్ లో జరిగిన స్నేహ టివి, ప్రజాపాలన, మాస్టర్ కీ ఛానల్ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాస్టర్ కీ ఛానల్ షేర్ లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత ఉద్యోగం అయిన ఐ ఆర్ ఎస్ కు వి ఆర్ ఎస్ ఇచ్చి అంబేద్కర్ ఆశయాలతో పే బ్యాక్ టు సొసైటీ అన్న నినాదం తో స్నేహ సంస్థలను ప్రారంభించిన శివ భాగ్యారావు ను అభినందించారు. స్నేహ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. అంబేద్కర్ విశ్వ మేధావి అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే అందరికీ అభివృద్ధి సాధ్యం అయ్యిందన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం అని అన్నారు. నిన్న మొన్నటి వరకు ప్రజలందరూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను జరుపుకున్నామన్నారు. ప్రస్తుతం కులాలకు అతీతంగా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే అందరి ముందున్న మార్గం అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు శ్రమించి పనిచేస్తారన్నారు. బహుజనుల హక్కుల కొరకు పోరాడుతున్న బహుజన సంస్థలు స్నేహ, మాస్టర్ కీ ఛానల్ లను ప్రజాపాలన దిన పత్రిక కు **(మిగతా 5లో..)**

# భాజపా ముక్త్ భారత్ కోసం అందరూ సన్నద్ధం కావాలి

## దేశంలో రైతు ప్రభుత్వం రాబోతోంది

## పెద్దపల్లి బహిరంగ సభలో కేసీఆర్



పెద్దపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల 26 రాష్ట్రాల నుంచి రైతు సంఘాల నేతలు వచ్చి తనను కలిశారని.. జాతీయ రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారని సీఎం కేసీఆర్ వెల్లడించారు. మరి పోదామా.. జాతీయ రాజకీయాల్లోకి? అంటూ జనాన్ని అడిగారు. పెద్దపల్లిలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం కేసీఆర్ బహిరంగ సభలో మాట్లాడారు.హౌగోల్‌మాల్ ప్రధాని చెప్పేవన్నీ అబద్ధాలేనంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

“ వచ్చే ఎన్నికల్లో దేశంలో భాజపాను పారద్రోలి రైతు ప్రభుత్వం రాబోతోంది. దేశంలో రైతులు సాగుకు వాడే విద్యుత్ కేవలం 20.8శాతమే. దీనికి అయ్యే ఖర్చు రూ.1.45లక్షల కోట్లు మాత్రమే.హౌఇది కార్పొరేట్ దొంగలకు దోచిపెట్టినంత సొమ్ము కూడా కాదు. మోటార్లకు మీటర్లు పెట్టాలన్న మోదీకే మీటర్ పెట్టాలి. జాతీయ రాజకీయాల్లోకి రావాలని రైతు సంఘాల నేతలు కోరుతున్నారు. మీటర్లు లేని విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు. ఎన్‌పీఏల పేరుతో రూ.12లక్షల కోట్లు దోచిపెట్టారు. రైతులకు ఇవ్వడానికి మాత్రం కేంద్రానికి చేతులు రావడంలేదు. సింగరేణి ప్రైవేటీకరణ కుట్రను భగ్నం చేయాలి. భాజపా ముక్త్ భారత్ కోసం అందరూ సన్నద్ధం కావాలి” అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# కేంద్ర మంత్రి వర్సెస్ కేటీఆర్..

**మెడికల్ కాలేజీలపై ట్వీట్ల వార్**



హైదరాబాద్ : కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మధ్య ట్విట్టర్ వేదికగా మాటల యుద్ధం కొనసాగుతోంది. మెడికల్ కాలేజీల మంజూరుపై ఇరువురి మధ్య హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది.మెడికల్ కాలేజీలపై తెలంగాణ నుంచి ఒక్క ప్రతిపాదన కూడా రాలేదని మన్సూఖ్ మాండవీయ పేర్కొన్నారు. స్వల్పకాలంలో ప్రధాని మోదీ భారీగా వైద్య కళాశాలలు మంజూరు చేశారని తెలిపారు. ప్రతిపాదనలు పంపిన రాష్ట్రాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేశామని మాండవీయ చెప్పారు.కేంద్ర మంత్రి మన్సూఖ్ మాండవీయ ట్వీట్‌పై మంత్రి కేటీఆర్ స్పందించారు. ఈ విషయంపై స్పందించే ముందు కేంద్రమంత్రి సమీక్షించే ఉంటారనే భావిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలపై 2015, 2019లో కేంద్ర వైద్యారోగ్య శాఖకు ప్రతిపాదనలు పంపామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు అడిగినా కూడా ఒక్క వైద్య కళాశాలను కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఖాళీగా ఉన్న 544 పోస్టుల భర్తీలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌ను యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తెలంగాణ ఒక్క విద్యా సంస్థను కూడా మీ ప్రభుత్వం మంజూరు చేయలేదని కేటీఆర్ ట్వీట్ చేశారు.



## సిద్దిపేటలో క్రీడా సదుపాయాల కల్పనకు చర్యలు:మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : రాబోయే రోజుల్లో సిద్ది పేటలో అన్ని క్రీడలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. త్వరలోనే 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని 2కే రన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని, మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు ఆటలు ఆడాలన్నారు. ఇప్పుడిప్పుడే సమాజం యోగ, క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తుండటం శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. సిద్దిపేటలో క్రికెట్ స్టేడియం, ఫుట్ బాల్, వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్‌లు, క్రీడాకారులను మంత్రి ఘనంగా సన్మానించారు.

# దీపావళీ నుంచి జియో 5జీ సేవలు..

**వచ్చే డిసెంబర్ నాటికి దేశమంతా విస్తరణ**




న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: రిలయన్స్ వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కంపెనీ ఛైర్మన్ ముఖేష్ అంబానీ పలు కీలక అంశాలను ప్రకటించారు. బిజినెస్ వారసులను ప్రకటించారు. వారికి కీలక వ్యాపార భాద్యతలు అప్పగించారు. వ్యాపార విస్తరణ ప్రణాళికలు వివరించారు.

ముఖ్ అంబానీ పెద్ద కొడుకు అకాశ్ అంబానీకి టెలికమ్ బిజినెస్‌ను, చిన్న కొడుకు అనంత్ అంబానీకి న్యూ ఎనర్జీ బిజినెస్, కూతురు ఇషా రిటైల్, ఎఫ్ఎంసీజీ బిజినెస్ వ్యవహారాలు చూస్తారని ముఖేష్ అంబానీ ప్రకటించారు.

5జీ కోసం భారీ పెట్టుబడులు

రిలయన్స్ జియో 5జీ సర్వీస్‌లను దీపావళి నాటికి అన్ని మెట్రో నగరాల్లో ప్రారంభిస్తామని ఏజీఎంలో ముఖేష్ అంబానీ ప్రకటించారు. 2023 డిసెంబర్ నాటికి అన్ని ప్రాంతాల్లో 5జీ సేవలు అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. దీపావళి నాటికి ముందుగా ముంబై, ఢిల్లి, చెన్నయ్, కోల్‌కతా నగరాల్లో 5జీ సేవలను అందుబాటులో తీసుకు వస్తారు. 5జీ సేవల అభివృద్ధికి 2 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ఆయన ప్రకటించారు. దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్‌ను అందించేందుకు రిలయన్స్ కట్టుబడి ఉందన్నారు.

# బోర్లకు మీటర్లంటూ కేంద్రాన్ని బద్నాం చేస్తుండు



హైదరాబాద్ :ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారో బహిరంగసభల్లో కేసీఆర్ స్పష్టం చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ, మోడీని తిట్టాలని సూచించారు. లక్ష రూపాయల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. రుణమాఫీ లేక రాష్ట్రంలో 31 లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడి రైతులను పట్టించుకోడు కానీ..పంజాబ్ వెళ్లి..అక్కడి రైతులకు లక్షలు ఇస్తాడని చెప్పాడు. కాళేశ్వరంతో వేల ఎకరాల్లో పంట మునిగిందని..కేసీఆర్ ఆనాలోచిత నిర్ణయం వల్ల వేలకోట్ల ధనం..వేల ఎకరాల పంట నష్టపోయిందని ధ్వజమెత్తారు.

లిక్కర్ స్కాంపై మాట్లాడాలి..

బహిరంగ సభల్లో కేసీఆర్ లిక్కర్ స్కాంపై ఎందుకు మాట్లాడటం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. లిక్కర్ స్కాంపై దేశం మొత్తం చర్చ జరుగుతోందని..కేసీఆర్ కుటుంబం వల్ల తెలంగాణ పరువుపోయిందని మండిపడ్డారు. సభల్లో లిక్కర్ స్కాం ఆరోపణలను ఎందుకు ఖండించలేదన్నారు.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నేరెళ్ల శ్రీధర్ నియామకం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యద్శిగా పెంటపర్తి అశోక్ నియామకం




జగిత్యాల, ఆగస్టు 29 (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాదులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కేంద్ర కార్యాలయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని మెటుపల్లి డివిజన్ పరిధిలో ఆత్మకూరు గ్రామానికి చెందిన న్యాయవాది నేరెళ్ల శ్రీధర్ ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సిర్పూర్ గ్రామానికి చెందిన పెంటపర్తి అశోక్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కే.వినయ్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా నేరెళ్ల శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తనని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో సంఘం పనిచేస్తుందన్నారు. నేను గత 20 సంవత్సరాల నుండి గ్రామస్థాయి నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా కష్టపడి సంఘముకి పనిచేసినందున నన్ను గుర్తించి రాష్ట్ర కమిటీలో నాకు అవకాశం కల్పించిన జాతీయ కోఆర్డినేటర్ వరుణ్ కుమార్ కు, జాతీయ ఉపాధ్యక్షులు వెంకట నరసయ్యకు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విద్యాసాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నేతాకాని సంఘం ఆధ్వర్యంలో ఏ ఎమ్ సి డైరెక్టర్ కు సన్మానం



జన్నారం, ఆగస్టు 29, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి నేతాకాని సంఘం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా కామన్ పల్లి గ్రామానికి చెందిన తేజావత్ భరత్ నాయక్ ను నేతాకాని సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిందని కామన్ పల్లి ఉప సర్పంచ్ జునుగురు శ్రీనివాస్ సోమవారం అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీలో మంచి సేవలు అందింస్తానాని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు కామెర రాయలింగు, జునుగురు కిరణ్, జునుగురు గణేష్, జునుగురు లచ్చన్న, కామెర దుర్గయ్య, గ్రామ నేతాకాని సంఘ పెద్దలు కామెర లచ్చన్న, జునుగురు గంగన్న, కామెర బక్కన్న, జునుగురు ఉషయ్య, పసుల రాజన్న, గడ్డి జగన్, దుర్గం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యుల వర్క్ షాప్ యాచారం మండలం చింతపట్ల గ్రామంలో ప్రారంభం



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, ఈ సభలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని రెచ్చగొడితే ఇతర మతాల మీద దాడి చేస్తూ ప్రజా సమస్యలను పక్కన పెట్టి మత చిచ్చులు పెడితే దేశాన్ని నాశనం చేస్తుంది అని అన్నారు. దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద నిత్యం ఏదో రకంగా అత్యాచారాలు దాడులు జరుగుతున్నాయి అన్నారు.నిత్యావసర ధరలు పెంచుతూ, బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఆమె ఇచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ లు హామీలు ఎక్కడ అమలు కాలేదని చెప్పారు. భవిష్యత్తులో భూ సమస్యల మీద ఇళ్ల స్థలాల మీద భూ సమస్యల మీద ధరణి సమస్యల మీద పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. జరగబోయే పోరాటాలలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కడిగల్ల భాస్కర్జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, పగడాల యాదయ్య, %చీ%. రాజు,జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ,జగన్, మల్లేష్,కిషన్, అంజయ్య,రవికుమార్, శ్యామసుందర్, %హా%. నరసింహ జిల్లా పార్టీ వివిధ మండల కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య,జంగయ్య, చందు నాయక్,%జూ%. వెంకటయ్య, ఎం రమేష్, చింతపట్ల పార్టీ గ్రామ శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండనాలుకకు మందేయబోతే ఉన్ననాలుక ఊడింది



వికారాబాద్ బ్యూరో 29 ఆగస్టు ప్రజా పాలన : వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి పాలనలో భార్యాభర్తలిద్దరికీ ఆసరా పెన్షన్లు వచ్చేవని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఆసరా పెన్షన్ వస్తుందని విమర్శించారు. సోమవారం ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల చేత జీరో అకౌంట్ ఓపెన్ చేయించి ఆ అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తానని బూటకపు మాటలు చెప్పారని దెప్పి పొడిచారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీదాలు పలికి చతికిల పడ్డారని పేర్కొన్నారు. ప్రధాని మొదటి ఐదు సంవత్సరాలు విదేశీ పర్యటనలకే కాలయాపన జరిగిందని ఘాటుగా స్పందించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని చెప్పారు. ప్రతి వస్తువుపై జిఎస్టి విధించి పేదల నడ్డి విరుస్తున్నాడని తెలిపారు. చివరికి బ్యాంకుల్లో జమ చేసుకున్న తమ డబ్బులను డ్రా చేసుకోవడానికి టాక్స్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే సాగునీటిని రైతన్నలకు పుష్కళంగా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ప్రాజెక్టులను నిర్మించిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ లక్ష యాభై వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుటలో దొర దోచుకున్న డబ్బులే ఎక్కువని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని అటకెక్కించారని ఘాటుగా స్పందించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అభివృద్ధి గురించి మర్చిపోయి పార్టీలను విమర్శించడం తగదన్నారు. ఈడి భూతాన్ని చూపి ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ మునావర్ కార్యక్రమాన్ని నిర్వహించి మత విద్వేషాలకు ఆజ్యం పోశాడని వెల్లడించారు. సీఎం కేసీఆర్ గోదావరి ముంపు గ్రామాలకు వెళ్లి సాయంత్రం వరకు మొత్తం వెయ్యి కోట్లు విడుదల చేస్తానని ఉత్తరప్రగల్భాలు పలికారని దెప్పి పొడిచారు. సీఎం కేసీఆర్ వికారాబాద్ జిల్లా కేంద్రానికి టోపీ పెట్టుకుని పర్యటనకు వచ్చి ప్రజల నెత్తిన టోపీలు పెట్టి వెళ్లారని విమర్శించారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు సీఎం సమావేశంలో చెప్పాల్సిన విషయాన్ని మరుసటి రోజు 10 కోట్లు ఇస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని దెప్పి పొడిచారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చాక్ పీస్ ల కొరకు కేటాయించిన నిధులలో తొమ్మిది కోట్లు డబ్బుల స్వాహా చేశారని తెలిపారు. నవాబ్ పేట్ మండల పరిధిలోని మమ్మదాన్ పల్లి గ్రామ ప్రజలను తాగుబోతులకు అడ్డాగా మార్చారని అన్నారు. రోజుకు 9 లక్షల రూపాయలు తాగుడుకు ఖర్చు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం మాఫియాకు అడ్డాగా మారిందని ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాములు అనంతరెడ్డి గట్టేపల్లి రాజేందర్ బుజ్జయ్య నర్సింలు బాలకృష్ణ మాన్సింగ్ విజయభాస్కర్ రెడ్డి మల్లారెడ్డి దయాకర్ రెడ్డి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులుకు ఘన నివాళులు




శేరిలింగంపల్లి- ప్రజాపాలన / ఆగస్ట్ 22 బీపరిధిలో గల న్యూ బ్లూమ్ హై స్కూల్ నందు తెలుగు భాషాదినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలోని పూర్వా ఆచార్యులు ఎన్ ఎస్ రాజు హాజరై, గిడుగు వెంకట రామమూర్తి పంతులు చిత్రపటానికి పుష్ప మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాష అభివృద్ధికై ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుపుకోవాలని, అందుకు గొప్ప కారణం ఉందని, గిడుగు రామమూర్తి పంతులు నేటి విద్యార్థినీ విద్యార్థులకు అర్థం అయ్యే వ్యావహారిక భాషలో విద్యను అందించడం కోసం, నిరంతర కృషి చేశారని తెలిపారు. రావు బహదూర్ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినమైన ఆగస్టు 29ని తెలుగు భాషా దినోత్సవంగా ఆశేష తెలుగు సమాజం జరుపుకుం టున్నామని తెలియజేశారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల నిత్య వ్యవహారిక భాషలో బోధన చేస్తే విద్యార్థులు అందులో ఉన్న సౌలభ్యాన్ని, సులభత్వాన్ని అందుకుని జ్ఞానవంతులు అవుతారని తెలియచెప్పిన మహనీయుడు, బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది, శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింప చేయడానికి చిత్తశుద్ధిగా కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు వెంకట రామమూర్తి పంతులని కొనియాడారు. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి అందరికీ అందుబాటులోకి వచ్చిందని, పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి ఉన్న ప్రతి సామాన్యుడికి వీలైందని తద్వారా అక్షరాస్యత శాతం పెరిగిందన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణ వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో చదివించడానికి ఆసక్తి చూపుతున్నారని, 27 శాతం మంది పిల్లలు మాత్రమే తెలుగు మాధ్యమంలో చదువుతున్నారని తెలిపారు. సమాజం, తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమిటంటే పిల్లలు చిన్నతనంలో తల్లి భాషలో వినడం, నేర్వడం, చదవడం, ఆకళింపు చేసుకోవడం జరుగుతుందో ఆ వ్యక్తి ఆ భాషలో సులువుగా మాట్లాడగలుగుతారని, తమ భావాలను ఎదుటివారికి అర్థమ య్యేటట్లు చెప్పగలుగుతారన్నారు. భాషాసౌలభ్యాన్ని గుర్తించిన మహనీయులు మన మాతృభాష అయిన తెలుగులో ప్రావీణ్యత సంపాదించగలిగితే, ఆంగ్ల భాషలో కూడా ప్రావీణ్యత సంపాదించడా నికి సులువు అవుతుందని, ప్రపంచ ప్రాచీన భాషల్లో తెలుగు భాష ఒకటి అని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రాచీన భాషలు ఒక్కొక్కటి కనుమరుగవు తున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదికలు తెలియజేస్తున్నాయని తెలిపారు. కావున మన ప్రాచీన తెలుగు భాషను సంరక్షించుకోవలసిన సామాజిక బాధ్యత తెలుగు వారందరి మీద ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలైన జపాన్, కొరియా, చైనా మొదలగు దేశాల్లో వారి మాతృభాషనే అన్ని రంగాలలో వినియోగిస్తున్నారని, తెలుగు భాషలో మరిన్ని పరిశోధనలు జరిపి, శాస్త్ర సాంకేతిక రంగాలలో తెలుగును బలోపేతం చేసి వినియోగించగలిగితే తెలుగు భాష కూడా సజీవంగా సృష్టి ఉన్నంతవరకు నిలిచి ఉండడానికి అవకాశం ఉందని తెలిపారు. ఉదర పోషనార్థం ఆంగ్ల భాషను నేర్చుకున్నా, మన తెలుగు భాషను మరువ వద్దని కోరారు. ఈ సందర్భంగా తెలుగు భాష పై విద్యార్థులు గేయాలు, ఉపన్యాసాలు, నృత్యాలు మొదలగునవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ యూ.కిరణ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ సభ్యులు వి. ఫణికుమార్, కౌండిన్యశ్రీ నందూరు వెంకటేశ్వరరాజు, విష్ణుప్రసాద్, శివరామకృష్ణ, పాలం శ్రీను, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తిరపతయ్యకు ఘన నివాళి



బోనకల్, ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికీ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెల్లబోయిన తిరపతయ్య ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణ వార్త విని చొప్పకట్లపాలెంలో ఆయన పార్థీవదేహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మండల అద్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ... తిరపయ్య మృతీ పార్టీ కి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల కమిటీ తరుపున సంతాపం తెలియ పరుస్తూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనకు సంతాపం తెలిపిన వారిలో జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మండల వైస్ ఎంపీపీ గు గులోత్ రమేష్ ,మండల కో ఆప్షన్ సభ్యులు, ఎస్ కే జమాలుద్దీన్, తెలుగుదేశం పార్టీ బోనకల్ మండల కమిటీ సంతాపం తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఇద్దర మహిళలు మృతి





ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని ఆపరేషన్ క్యాంప్ నిర్వహించడంలో భాగంగా మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ వైద్యులు వారి కారణాల వల్ల ఇద్దరు మహిళలు మృతి చెందడం జరిగింది.మృతురాలి బంధువులు న్యాయం చేయాలని సాగర్ హైవేపై రాస్తారోకో పెద్ద ఎత్తున నిర్వహించి, మద్దతుగా బీజేపీ, టీడీపీ సీపీఎం ఆందోళన దిగాయి తక్షిణం కలెక్టర్ రావాలి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో ఉదృతంగా సాగడంతోటి ప్రభుత్వ వెంటనే స్పందించి ఆపరేషన్ వికటించి ఇద్దరు మహిళలు మృతి, ఒకరు నగరంలోని %దీచీ% రెడ్డి ఓ ప్రవేట్ ఆసుపత్రిలో కాగా మరొకరి ఇబ్రహీంపట్నం ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందిన మృతురాలు మంచాల మండలం లింగంపల్లి చెందిన సుష్మ బంధువులు కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు, కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తామని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ వెంకట చారి డి ఎం హెచ్ వో హామీ, మృతురాలి కుటుంబనికి ఒక్కొక్కరికి 5లక్షలు పరిహారం ఇస్తామని తెలిపారుమృతుల బాధితులకు చెక్కుల అందజేశారు

## కుని ఆపరేషన్ చేసి మహిళల మరణానికి కారణం అయిన డాక్టర్లపై చర్య తీసుకోవాలి



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ప్రభుత్వ హాస్పిటలో ఈ నెల 25వ తేదీ రోజు వివిధ గ్రామాలకు చెందిన 37మంది మహిళలకు డాక్టర్లు కుని అపరేషను చేశారు అందులో నలుగురి మహిళలకు కుని ఆపరేషన్ వైద్యం వికటించి వాంతులు విరోచనలు చేసుకొని మంచాల మండలం లింగం పల్లి గ్రామానికి చెందిన సుష్మ మాడుగుల మండలనికి చెందిన మమత ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు అన్నారు ఇంకా ఇద్దరి మహిళల పరిస్థితి కూడా విషమమంగా ఉండటంతో మహిళల కుటుంబ సభ్యులు దుఖ? సముద్రంలో మునిగి పోయారు అన్నారు ఇది ముమ్మాటికీ కుని ఆపరేషన్ చేసిన ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మహిళలకు వైద్యం వికటించి.చని పోయారు. తప్ప మహిళలకు ఆరోగ్య పరమైన ఇంకా ఎలాంటి ఇబ్బందులు లేవు అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చనిపోయిన మహిళలకు కుని ఆపరేషన్ చేసిన ప్రభుత్వ వైద్యుల పై చర్యలు తీసుకోవాలి మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరకుండా చూడాలి వైద్యం చేయించుకుంటున్న ఇద్దరి మహిళకు వైద్యం ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలి మరణించిన మహిళల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం.

# కరెంటు కష్టాలతో కంటిమీద కునుకు లేదు..



బోనకల్,, ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని కరెంటు కోతలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు వానలు మరోవైపు ఎండల వల్ల గ్రామీణ ప్రజలకు కంటి మీద కునుకు కరువవుతుంది. పగలు రాత్రి అనక విద్యుత్ కోతలతో మండల ప్రజలు సతమతమవుత న్నారు. ముఖ్యంగా రాత్రిపూట కరెంటు కోతలతో దోమల బెడద ఎక్కువగా ఉండి చిన్నపిల్లలు నిద్ర పోలేని పరిస్థితి ఉక్కపోతతో అల్లాడుతున్నారు. విద్యుత్ కోతలతో దోమలు ఎక్కువగా ఉ ండటం వల్ల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్న విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారు. మండల సబ్ స్టేషన్ ఏ ఈ. ఏ డి. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం లేదని అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని విమర్శలు వచ్చినా దున్నపోతు మీద వాన కురిసే పరిస్థితి సామెత లాగ ఉంది. ఈ అధికారుల వలన బోనకల్ మండల 23 గ్రామ పంచాయతీలకు విద్యుత్ తీవ్ర అంతరాయం ప్రతి రోజు జరుగుతుంది. అయినప్పటికీ కూడా శాశ్వత పరిష్కారాన్ని ఏ ఒక్క రోజు ఏ అధికారి కూడా సమస్యపై దృష్టి సారించ లేదు. అందుకే తీవ్ర విద్యుత్ అంతరాయం జరుగుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం మాకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న సమస్యలను ఈరోజు వరకు పట్టించుకోకపోవడం వల్లే విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం జరుగుతుందని మండల ప్రజలు తెలుపుతున్నారు. నాణ్యమైన విద్యుత్తు సరపర మండలంలోని గ్రామాలకు చేరకపోవడంతో అధికారుల నిర్లక్ష్య మండల ప్రజలకు శాపం లాగా మారింది. మండలంలోని విద్యుత్ అధికారులు పని చేస్తున్నారా లేదా అంటూ తీవ్ర విమర్శలు వస్తున్నా యి. ఇంతవరకు మార్గదర్శకాలు ఎంపిక చేయకపోవడం వల్లే విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నాయకులు తెలుపుతున్నారు. మండలంలోని గ్రామాలకు నిరంతరం విద్యుత్ అంతరాయం కారణానికి మండల విద్యుత్ అధికారులు ప్రధాన కారణమని మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. ఏ ఒక్క రోజు కూడా పురాతన లైన్ల గురించి ఆలోచించే ప్రసక్తి లేదని వాటిపై విద్యుత్ సరఫరా చేయడం వల్లే తీవ్ర విద్యుత్ అంతరాయం జరుగుతుం దని, ఈ అధికారులకు స్థానిక నాయకులు ఎన్ని చెప్పినా వారు నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ విద్యుత్ కోతలు జరుగుతున్నాయని అంటున్నారు. కావున జిల్లా విద్యుత్ ఉన్నత అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి త్వరితగతిన మండలంలోని విద్యుత్ సమస్య పరిష్కారం ఇస్తారని మండల ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

### జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 29, ప్రజాపాలన :వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ స్థాయి నుండి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, నివాస ప్రాంతాలు, రోడ్లపై నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మురుగు కాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గ్రామాలలో అంటువ్యాధులు వ్యాప్తి అధికంగా ఉన్న ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉ ండాలని తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చేపట్టిన క్రీడా ప్రాంగాణాల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని మండలానికి రెండు క్రీడా ప్రాంగాణాల చొప్పున కేటాయించడం జరిగిందని, సంబంధిత పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాలో గత సంవత్సరం లక్ష్యాలను అధిగమించడం జరిగిందని, 2022-23 సంవత్సరానికి గాను ఆయా శాఖలకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను సెప్టెంబర్ 1వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ప్రతి గ్రామంలో 10 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలాదేవి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొట్నాక భీమ్ రావు వర్ధంతి వేడుకలు



ఆసిఫాబాద్ జిల్లా, ఆగస్టు29 , ప్రజాపాలన ప్రతినిధి : మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసీల ముద్దుబిడ్డ కొట్నాక భీమ్రావు 22వ వర్ధంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాల మధ్య డప్పు వాయిద్యాలతో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రముఖులు వేడుకలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ పీవో వరుణ్ రెడ్డి, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి, భీమ్రావు కూతుళు జిల్లా జడ్పీ చైర్పర్సన్ కోవ లక్ష్మి, సరస్వతి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలు పేదలకు ఓ వరం

### కళ్యాణ లక్ష్మీ'షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



బోనకల్, ఆగస్టు 29 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన బోనకల్ తో పాటు రావి నూతల, ముష్టి కుంట్ల తదితర గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కులను ఆయా గ్రామాల సర్పంచులు భూక్య సైదా నాయక్, కొమ్మినేని ఉపేందర్, షేక్ బీ జాన్ బీ లు మండల గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ తో కలసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయని,పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు వారి తల్లిదండ్రులకు భారం కావొద్దనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథాకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టె పథకాలు పేదలకు వరంగా నిలుస్తున్నాయని, సబ్బండ వర్గాలు ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా వుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, బోనకల్, రావినూతల ఉపసర్పంచ్ లు యార్లగడ్డ రాఘవ గౌడ్, బోయినపల్లి ఏడుకొండలు, ఎంపీటీసీ కందిమళ్ళ. రాధా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణకు మట్టి గణపతులు ఉపయోగపడతాయి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు29 (ప్రజాపాలన, ప్రతినిధి) : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 1000 మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మితో కలిసి బస్టాండు ఎదుట, కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన గణపతి వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. ప్రజలు మట్టి గణపతులు వాడేలా అవగాహన కల్పించాలని సూచించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 1000 చిన్న గణపతులు మండలాల్లో తక్కువ ధరకు పెద్ద మట్టి గణపతి 3000 కు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కేరిమేరి జడ్పిటిసి ద్రుపద భాయి, ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, సత్యనారాయణ రెడ్డి, కుమ్మరుల సంఘం అధ్యక్షుడు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి పుస్తకాలు పంపిణీ



మధిర ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధిపట్టణంలో స్థానిక ఆజాద్ రోడ్ నందు వినాయక చవితి పండుగ సందర్భంగా సోమవారం మధిర సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక వ్రత కల్ప ప్రతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు, గొండేల ముత్తయ్య, దాచేపల్లి ముత్యాలు, కొల్లా శ్రీనివాసరావు హాజరై పంపిణీ చేశారు మిరియాల కాశీ విశ్వేశ్వర రావు ఆర్థిక సహకారంతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు హిందువుల తొలి పండగ వినాయక చవితి ఏ కార్యక్రమం చేపట్టిన తొలి పూజ వినాయకునికి, నీలాప నిందలు పోగొట్టే వినాయక వ్రత కల్ప పుస్తకం ద్వారా కథలోని అంశాలతో పూజ చేస్తూ విఘ్నాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని భక్తులు తొలి పూజతో గణనాథుని పూజిస్తారని వారు తెలిపారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ హిందువుల తొలి పండగ వినాయక చవితి నుండి ప్రారంభమై అనేక పండుగలు మన సంప్రదాయాలు విశిష్టతలు తెలియజేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిడి శ్రీనివాసరావు, యర్రా లక్ష్మణ్, వందనపు శ్రీనివాసరావు, పబ్బతి రమేష్, కొత్తమాసు రామారావు, పల్లపోతు నరసింహారావు, కోమటి సుధాకర్, దూపకుంట్ల లక్ష్మీనారాయణ, దోనపాటి వెంకట నాగ సోమేశ్వరరావు, దాచేపల్లి రాము,ఎస్ కే ఖాదర్ (ఆర్టీసీ డిపో రిటైర్డ్), సాదినేని సత్యం, చిట్లూరి విశ్వేశ్వరరావు, గుర్రం రాము, కిలారు వినోదు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : ప్రజావాణి కార్యక్రమంలో అందించిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనం లో దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ధరణి భూమయ్య తనకు గల పట్టా భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల లో తప్పులు సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. కాగజ్నగర్ మండల కేంద్రానికి చెందిన అడ్డగుంట సతీష్ కుమార్ తన దరఖాస్తులో తాను పుట్టిన నాటి నుండి అంగవైకల్యం కలిగి ఉండి వికలాంగుల పెన్షన్ పొందానని, కానీ ప్రస్తుతం పెన్షన్ మంజూరు నిలిపివేయబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. రెబ్బెన మండలం లోని "ఖైర్ గాం గ్రామస్తులు " తమ గ్రామంలో "ఎడవెల్లి గ్రామ రోడ్డులో " పైపులైను నిర్మాణం చేపట్టి అలాగే వదిలివేయడం వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, గ్రామానికి కేటాయించిన వైకుంఠధామం పని పూర్తిచేయాలని, గ్రామంలోని వాడల లో చెత్తకుండీలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా సంబంధిత శాఖల అధికారులకు అందించి పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భాజపా ముక్త్ భారత్

### కోసం అందరూ సన్నద్ధం కావాలి


(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ప్రసంగంలో కొన్ని కీలక పాయింట్లు..

కలలోనైనా పెద్దపల్లి జిల్లా అవుతుందని అనుకోలేదు. తెలంగాణ వచ్చింది గనక జిల్లా ఏర్పాటుతో పాటు అద్భుతమైన కలెక్టరేట్‌ను నిర్మించుకున్నాం. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరికీ అభినందనలు. దేశమే ఆశ్చర్యపోయేలా పేదలు, రైతులు, మహిళల గురించి అనేక కార్యక్రమాలతో ముందుకెళ్తున్నాం. కలలో కూడా ఊహించని అనేక కార్యక్రమలు నిర్వహించాం. సింగరేణిలో వేల మందికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి. సింగరేణి కార్మికులకు భారీగా బోనస్ అందజేస్తున్నాం. పెద్దపల్లిలో మున్సిపాల్టీలుఏర్పాటు చేసుకున్నాం. రామగుండం పట్టణాన్ని కార్పొరేషన్‌గా, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణాలను మున్సిపాల్టీలుగా ఏర్పాటుచేసుకున్నాం.

26 రాష్ట్రాల నుంచి నన్ను కలిసేందుకు అనేకమంది రైతు నేతలు వచ్చారు. కేసీఆర్.. రాష్ట్రమంతా మేం తిరిగాం.. చూశాం.. రైతులతో మాట్లాడాం. ఈ రాష్ట్రంలో అమలవుతున్న ఏ కార్యక్రమమూ మా వద్ద లేదు. మీరు దయచేసి జాతీయ రాజకీయాల్లోకి రావాలి అని వారంతా నన్ను అడుగుతున్నారు. పోదామా.. జాతీయ రాజకీయాల్లోకి.. పోదామా..?

దేశంలో గుజరాత్ మోడల్ అని చెప్పి దేశ ప్రజల్ని దగా, మోసం చేసి అధికారంలోకి వచ్చిన భాజపా ఏం చేస్తోంది. అడ్డగోలుగా ధరలు పెంచడం, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు, శ్మశానాలపై పన్ను, పాలపైనా జీఎస్టీ, చేనేత కార్మికులపై జీఎస్టీ.. పేద ప్రజల ఉసురుపోసుకుంటూ.. ఎన్‌పీఏల పేరిట రూ.లక్షల కోట్ల ప్రజాధానాన్ని కుంభకోణాలతో దేశాన్ని మోసం చేస్తున్నారు. గాంధీ పుట్టిన రాష్ట్రం.. మావద్ద మద్యం నిషేధించామంటూ చెబుతారు. అలాంటి రాష్ట్రంలో, ప్రధాని స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. ఈ మద్యం తాగి 70-75మంది మృతిచెందారు. దీనికి మీ సమాధానం ఏంటి మోదీ గారూ. తెలంగాణలో ఉండే ఏ ఒక్క మంచి కార్యక్రమం కూడా ప్రధాని రాష్ట్రమైన గుజరాత్‌లో రాదు. 24గంటల కరెంటు రాదు..



ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 30, ఆగష్టు 2022

# విద్యుత్ సంస్కరణలు - ప్రతిఘటన

వినాశకర సంస్కరణలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమం సాగింది, కొనసాగుతుంది. విద్యుత్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఇప్పటికే దేశ వ్యాపితంగా విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు ఉద్యమిస్తున్నారు. విద్యుత్ వినియోగదార్లుగా అనేక ప్రాంతాల్లో ప్రజలూ ఉద్యమిస్తున్నారు. విద్యుత్ రంగ సంస్కరణలు రాష్ట్రాల హక్కులను హరించివేస్తున్నందున కేరళ, తెలంగాణ, తమిళనాడు వంటి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలూ ప్రతిఘటిస్తున్నాయి. సంస్కరణల్ని తిప్పికొట్టడానికి ఇవన్నీ ఏకోన్ముఖంగా సాగాలి. దేశంలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలను అమలు చేయడంలో విద్యుత్ రంగ సంస్కరణలపైనే పాలకుల ప్రధాన దృష్టి ఉంటూ వస్తోంది. ఒకప్పటి ఎన్‌రాన్ ఒప్పందం మొదలు ఇటీవలి 'ఉజ్వల భారత్–ఉజ్వల భవిష్య' వరకూ అన్ని సందర్భాల్లోనూ ఆ ప్రాధాన్యత ద్యోతకమవుతుంది. విద్యుత్ రంగంలో సంస్కరణల వేగం పెంచడానికి మోడీ ప్రభుత్వం ఏక కాలంలో పలు యత్నాలు చేస్తోంది. తెలంగాణ, కేరళ తదితర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం అదనపు రుణాలకు అనుమతి సంపాదించడానికి దాదాపు అన్ని షరతులకూ తలొగ్గడం దారుణం. విద్యుత్ సంస్కరణలను ప్రతిఘటించడంలో తెలుగు ప్రజలకు ఘనమైన చరిత్ర వుంది. ముఖ్యంగా 2000 సంవత్సరంలో సాగిన మహోద్యమం, బషీర్‌బాగ్ కాల్పుల్లో ముగ్గురు యువ కిశోరాల ప్రాణత్యాగం అజరామరం. ఆ మహత్తర త్యాగాలను స్మరించుకొని నేటి పరిస్థితిని అవలోకించి కర్తవ్యాలను నిర్దేశించుకుందాం. ఇప్పుడు అమలులో వున్న విద్యుత్ చట్టం (2003)ను సవరించాలని యుపిఎ–2 హయాంలో 2013 లోనే ప్రయత్నం మొదలైంది. కాని అది నెరవేరలేదు. మోడీ గద్దెనెక్కాక 2018లో ఆ తరువాత 2019 ఎన్నికలకు ముందుగా సవరణలను ప్రతిపాదించినా అవి ఆచరణకు రాలేదు. దాంతో చట్టానికి కాకుండా రూల్స్‌కు సవరణలు తేవడానికి కొన్ని పాలనా పరమైన ఉత్తర్వులిచ్చింది. ఏడాదిపాటు సాగిన చారిత్రాత్మక రైతు ఉద్యమ డిమాండ్లలో మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దుతోపాటు విద్యుత్ చట్ట సవరణలను ఉపసంహరణ కూడా ప్రధానమైనది. అయినా మోడీ సర్కారు విద్యుత్ చట్ట సవరణకు దొడ్డిదారిన యత్నిస్తూ రూల్స్ పేరిట కొన్ని ప్రతిపాదనలు చేసింది. అందుకోసం గత ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రాల విద్యుత్ శాఖ కార్యదర్శులతో కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్ కొన్ని అంశాలు ప్రతిపాదించగా అనేక రాష్ట్రాలు వ్యతిరేకించాయి. తాము చెప్పిన సంస్కరణల్ని అమలు చేసిన డిస్కాములకు అదనంగా నిధులు, రుణాలు కేటాయిస్తామని 'రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్'ను ముందుకు తెచ్చింది. అయినా ఆగకుండా విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఇటీవలి పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టింది. పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల ప్రతిఘటన, దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, ఇంజనీర్ల ఆందోళనలతో కొద్దిగా వెనక్కు తగ్గి బిల్లును స్టాండింగ్ కమిటీకి రిఫర్ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డిస్కామ్‌లను ఆదుకునే పేరుతో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్.డి.ఎస్.ఎస్)ను కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సంస్కరణల అమలుకు రూ. 3,03,758 కోట్లను రాష్ట్రాలకు రుణంగా మంజూరు చేస్తానంది. అన్ని షరతులు సకాలంలో అమలు చేస్తే కొన్ని రాయితీలు, గ్రాంట్లు ఉంటాయని ఊరించింది. వినియోగదార్లందరికీ స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లను 2023 డిసెంబర్ నాటికి బిగించాలని ఒత్తిడి చేస్తోంది. ఆర్.డి.ఎస్.ఎస్ పథకంలో ఆటోమేటిక్ సబ్‌స్టేషన్ల (ఎస్.ఎ.ఎస్) ప్రతిపాదన కూడా ఉంది. ఎస్.ఎ.ఎస్ అమలు చేస్తే సబ్‌స్టేషన్లలో పని చేసే సిబ్బంది భారీగా తగ్గుతారు. ఇప్పటికే సిబ్బంది కొరతతో విద్యుత్ ఉద్యోగులపై పనిభారం అధికంగా ఉంది. ఈ సంస్కరణల వల్ల తమపై మరింత భారం పడుతుందని విద్యుత్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగ దారులకు సేవలందించడం లోనూ ఇబ్బందులు తలెత్తవచ్చు. ప్రజల నెత్తిన భారాలు మోపాలని కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుచ తప్పక అమలు చేస్తోంది. ఇప్పటికే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు అమర్చిన ప్రభుత్వం ఇప్పుడు అన్ని కేటగిరీల విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లను అమర్చడానికి అంగీకారం తెలిపింది. వాటి కొనుగోలుకు టెండర్లు కూడా ఖరారయ్యాయి. వివిధ తరగతుల వినియోగదార్లకిస్తున్న క్రాస్ సబ్సిడీలకు క్రమంగా మంగళం పాడుతోంది. స్వాతంత్ర్యం సాధించుకున్న 75 ఏళ్ల ఉత్సవాలను పురస్కరించుకొని ఈ జులై 2 నుండి 30 వరకు కేంద్ర ప్రభుత్వం 'ఉజ్వల భారత్– ఉజ్వల భవిష్య–పవర్ ఏ 2047' పేరిట హడావుడి చేసింది. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సందర్భంగా వర్చువల్ మీట్‌లో పాల్గొని సాధారణ వినియోగదార్లతో ముచ్చటించారు. విద్యుత్ రంగంలో 'సాధించిన' గొప్పతనమంటూ 175 గిగా వాట్ల సంప్రదాయేతర ఇంధన (ఎన్‌సిఇ) విద్యుదుత్పత్తి సామర్థ్యానికి చేరువయ్యామని చెప్పారు. ప్రపంచంలో ఎన్‌సిఇ అత్యధిక ఉత్పత్తి చేసే నాలుగైదు దేశాల సరసన చేరామన్నారు. అయితే, వీటిలో అత్యధిక భాగం దేశ విదేశీ కార్పొరేట్ సంస్థలవేనన్న విషయం మరుగున పర్చారు. మరోవైపున శిలాజ ఇంధనాల వినియోగం తగ్గుదల గురించి వివరించి, 2047 నాటికి మహా లక్ష్యాలను సాధిస్తామని చెప్పుకొచ్చారు. దేశంలోని డిస్కాముల పనితీరును అంచనా వేసి రేటింగ్ ఇచ్చే విధానం 2012 నుండి అమలులో వుంది. దేశంలోని 52 డిస్కాములు, 11 విద్యుత్ శాఖలు, 8 యుటిలిటీలకు మొత్తం 71 సంస్థలకు ఆగస్టు 8న కేంద్రప్రభుత్వ విద్యుత్‌శాఖ ఈ ఏడాది రేటింగ్ ప్రకటించింది. తొలి నాళ్లలో ఆంధ్రప్రదేశ్ డిస్కాములు అగ్ర స్థానాల్లో వుండేవి. ముఖ్యంగా విశాఖపట్నం కేంద్రంగా గల ఇపిడిసిఎల్ తొలి ఐదు స్థానాల్లో ఎప్పుడూ ఉండేది. కాని గత మూడేళ్లుగా ప్రాతిపదికలను మార్చేస్తుండడంతో ర్యాంకు దిగజారుతోంది. ఈ ఏడాది రేటింగ్ మహేంద్రజాలంలో ప్రైవేటు డిస్కాములు, గుజరాత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థలే అగ్ర స్థానంలో నిలిచాయి. మొత్తం 52 డిస్కాముల రేటింగ్‌లో ఎ.పి డిస్కాములు 50వ, 51వ స్థానానికి నెట్టివేయబడ్డాయి. ఇంతకన్నా మోసం మరొకటి ఉండబోదు. ఈ ఏడాది చేపట్టిన ఇంటిగ్రేటివ్ పవర్ రేటింగ్ విధానంలో ప్రైవేటు డిస్కాములకే పెద్ద పీట వేశారు. ఆ సంస్థల్ని ఎలా పై స్థానాల్లో నిలపాలా అన్నదే రేటింగ్ వ్యవస్థ పరమావధిలా వ్యవహరించారు. ఇటువంటి మాయాజాలం వల్ల బాగా పని చేస్తున్న ప్రభుత్వరంగ డిస్కాముల్లోని ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికుల నైతిక స్థైర్యం దెబ్బ తింటుంది. మరోవైపున ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు కంటే ప్రైవేటువే బాగున్నాయన్న ప్రచారాన్ని మోడీ సర్కారు, కార్పొరేట్ మీడియా చేస్తాయి. ఆ విధంగా ప్రైవేటుకు సానుకూలత, ప్రభుత్వ రంగాన్ని దెబ్బ తీయడం అనే రెండు పనులు చేస్తోంది. ఇటువంటి కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండం అవసరం. గడచిన రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదార్లకు విద్యుత్ చార్జీలు పెంచింది. రూ. 1,400 కోట్లు అదనపు భారం అని చెప్పినా ఇంధన చార్జీ పెంపు, శ్లాబుల మార్పు మూలంగా ఆచరణలో అది రూ. 2,000 కోట్లకు చేరుతుంది. ఇది కాక ఇప్పటికే ట్రు అప్ చార్జీల పేరుతో డిస్కాములు రూ. 2,910 కోట్లు భారం వేశాయి.

# రాజ్యాంగమా? మనుధర్మమా?




మహిళల గురించి మనుస్మృతి భావనలు, మన రాజ్యాంగంలో పేర్కొన్న లింగ సమానత్వం ఒకటి కాదనే విషయాన్ని జడ్జీలు, ప్రధానమంత్రి, దేశ రాజకీయ నాయకులు, న్యాయ వ్యవస్థ, సమాజం అర్థం చేసుకోవాలి. దేశం కోసం చట్టాలను, నియమ నిబంధనలను తయారు చేసే కార్యనిర్వాహక శాఖ భారత్‌లో ఉంది. రాజ్యాంగంలో పొందుపరచిన విలువలను కాపాడడానికి, రాజ్యాంగ మార్గాన్ని అనుసరించేందుకు కార్యనిర్వాహక శాఖకు న్యాయ వ్యవస్థ హామీ ఇస్తుంది. ప్రస్తుతం, న్యాయ వ్యవస్థపై కార్యనిర్వాహక శాఖ ఒత్తిడి ఉందనీ, కార్యనిర్వాహక శాఖ తన మార్గాన్ని తప్పుతుందనే భావన ఉంది. ఇటీవల ధర్మాసనం నుండి, రాజకీయాల నుంచి వచ్చిన కొన్ని ప్రకటనలు ఈ భావనకు తోడయ్యాయి. ఈ సమస్య చాలా లోతైనది. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో ఆ ఇళ్ళల్లో దేవుళ్ళు చాలా సంతోషంగా నివాసం ఉంటారని మనుస్మృతి లోని 3/56వ శ్లోకం చెప్తుంది. కానీ ప్రస్తుత సమాజంలో మహిళల వాస్తవ పరిస్థితిని ఈ అభిప్రాయం ప్రతిబింబిస్తున్నదా? మనుస్మృతి చెప్పిన విషయాలనే హిందూ మతైక జాతీయవాద సిద్ధాంతకర్తలు పునశ్చరణ చేస్తున్నారు. కానీ మనుస్మృతి అనుయాయులు, సమాజంలో మహిళల అధమ స్థానం గురించి చెప్పిన ఇతర అభిప్రాయాలను ఎక్కడా ప్రస్తావించడంలేదు. "ఆఖరికి తన ఇంట్లో కూడా మహిళ ఏదైనా పనిని స్వతంత్రంగా చెయ్యడానికి వీలు లేదు. శిశువుగా తండ్రి అదుపులో, యువతిగా భర్త అదుపులో, భర్త మరణానంతరం కొడుకుల అదుపులో ఉండాలని" మనుస్మృతి లోని ఐదవ అధ్యాయం లోని 148వ శ్లోకం చెప్తుంది. సమస్యేమంటే, ఆఖరికి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఇటీవల మహిళలకు "రక్షణ" కల్పించాలనే విషయం గురించి మాట్లాడినప్పుడు పితృస్వామిక నిఘంటువును ఉపయోగించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుండి ప్రసంగించే సమయంలో ఆవిధంగా పేర్కొన్నారు. తమ ప్రీతిపాత్రమైన గ్రంథం, వాస్తవానికి లింగ (జెండర్) మరియు కులం మధ్య సంబంధాన్ని నిర్దేశిస్తుందని... బ్రాహ్మణవాదం సమర్థించే క్రమానుగత విలువలకు రూపం ఇస్తుందని...సావర్కర్ నుండి గోల్వాల్కర్ వరకు, మనుస్మృతిని అనుసరించే వారెవరూ పేర్కొనరు. "అతడు సుగుణాలు లేని వాడైనప్పటికీ, కామాంధుడైనప్పటికీ, మంచి లక్షణాలు లేనివాడైనప్పటికీ, మంచి మహిళ తన భర్తను నిత్యం దైవంగా పూజించాలి" అని మనుస్మృతి లోని ఐదవ అధ్యాయంలోని 149వ శ్లోకం చెప్తుంది. అగ్రకులానికి చెందిన మహిళతో నిమ్న కులానికి చెందిన పురుషుడు లైంగిక సంబంధం కలిగి ఉంటే అతనికి మరణశిక్ష విధించాలని కూడా మనుస్మృతి చెప్తుంది. ప్రధానమంత్రి చేసిన అలాంటి ప్రకటనలు...స్వాతంత్ర్యోద్యమ కాలంలో మహిళలు మనుస్మృతిని కాపాడుకోవాలని పోరాటం చేయలేదనీ, కుల వ్యవస్థను కాపాడడానికి పోరాటం చేయలేదనీ, 'రక్షణ'ను కోరుతూ పోరాటం చేయలేదనే విషయాన్ని మనం మరచిపోయేలా చేస్తాయి. మనుస్మృతిని 170 బీసీఈ మరియు 150 బీసీఈ మధ్య కాలంలో అంటే బౌద్ధమతం పైన, బౌద్ధుల పైన బ్రాహ్మణ రాజైన పుష్యమిత్ర శుంగ దాడులు చేసిన కాలంలో రాసి ఉంటారని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తన రచనలు, ప్రసంగాల మూడో సంపుటిలో పేర్కొన్నాడు. బౌద్ధం సమానత్వ విలువలను వ్యక్తీకరించింది, కానీ భారతదేశంలో అనేక దాడులను ఎదుర్కొన్న సంగతి మనకు తెలిసిందే. భారతదేశంలో ఆధునిక విద్యను వలస కాలంలో ప్రవేశపెట్టారు. సాంఘిక సంస్కరణలు భావనాత్మకం కావడం మొదలయ్యాయి. అది, సావిత్రీ బాయి పూలే లాంటి సంఘసంస్కర్తలు ఆడపిల్లల కోసం పాఠశాలలు ప్రారంభించినప్పుడే వాస్తవానికి మహిళల సమానత్వం కోసం పోరాటం ప్రారంభమైంది. మను ధర్మ శాస్త్రాన్ని అనుసరించే సామాజిక సాంప్రదాయవాదుల నుండి అనేక దాడులు ఎదురైనప్పటికీ పూలే, ఫాతిమా షేక్ లు పాఠశాలల్లో బోధించారు. పూలే పై ద్వేషభావం ఎంత తీవ్రంగా పెరిగిందంటే, పాఠశాలకు వెళ్ళే మార్గంలో ఆమె పైన బురద, ఆవు పేడతో దాడులకు పాల్పడ్డారు. మహిళల సమానత్వంతో పాటుగా సామాజిక సమానత్వం కోసం పని చేసిన వారందరిలో అంబేద్కర్ ముందు వరుసలో నిలుస్తాడు. ఆయన ఆలోచనలు, గాంధీజీ, ఇతర అనేకమంది నాయకత్వంలో సాగిన జాతీయోద్యమానికి చాలా ముఖ్యమైన లక్షణాలుగా ఉన్నాయి. కానీ హిందూ మత రాజ్య స్థాపన కోసం పోరాడుతున్న వారి ఆలోచనలకు అంబేద్కర్ ఆలోచనలు భిన్నమైనవి. ఇతర మతాల విశ్వాసాలను ఆచరించే జాతీయవాదులు కూడా ఇందుకు భిన్నంగా ఉండరనే విషయాన్ని కూడా మనం చెప్పుకోవాలి. ఈజిప్ట్ లోని ముస్లిం సోదరుల నుండి ఆఫ్ఘనిస్తాన్ లోని తాలిబన్ల వరకు, 'మహిళలకు రక్షణ అవసరం' అని అందరి గొంతులు ప్రతిధ్వనిస్తాయి. ఇక్కడ 'రక్షణ' అంటే, మహిళలను అదుపు చేసే వ్యూహం తప్ప మరొకటి కాదు. భారత రాజ్యాంగ రచనా కమిటీకి అధ్యక్షునిగా వ్యవహరించిన అంబేద్కర్, మనుస్మృతిలో రూపొందించబడిన అసమానతలకు వ్యతిరేకంగా చారిత్రాత్మక నిరసన జరిగిన సందర్భంలో మనుస్మృతి కాపీలను దహనం చేశాడు. ఆసక్తికరంగా హిందూ ముస్లిం మతాలు రెండింటిలో సాధారణంగా పురుషులే ప్రచారకులుగా ఉంటారు. నేటికీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో పురుషులే ప్రచారకులుగా కొనసాగుతున్న వ్యవస్థ ఉంది. మత ప్రాతిపదికన హిందూ మత రాజ్యాన్ని స్థాపించే దాని ప్రణాళికను విస్తృతం చేసేందుకు, కేవలం మహిళల కోసం మాత్రమే ఆరెస్సెస్, 'రాష్ట్ర సేవికా సమితి'ని ప్రారంభించింది. దాని పేరే పితృస్వామిక విలువలను తెలియజేస్తాయి. స్వయంసేవకుడు అంటే స్వచ్ఛంద సేవకుడు, సేవిక అంటే సేవ చేసే వారని అర్థం. 'స్వయం' అంటే 'తాను' అనేది అక్కడ లేదు. మహిళలు పురుషుల చేత రక్షించబడాలనే మనుస్మృతి ఆజ్ఞకు అది సరిపోతుంది. మతపరమైన గ్రంథాలు స్పష్టంగా ఉండవు, మత విశ్వాసకుడు కోరుకునే విధంగా వివరణలు ఇచ్చే అవకాశం ఉంటుంది. మత గ్రంథాల నుండి ఎవరైనా తన సౌకర్యానుసారంగా ఏ భాగాన్నైనా తీసుకొని, మిగిలిన భాగాన్ని వదిలేసే స్వేచ్ఛ ఉంటుంది. ఇందుకు భిన్నంగా జాతీయోద్యమం సమయంలో మహిళలు డిమాండ్ చేసింది, నేడు చేస్తున్నది చట్టబద్ధమైన సమానత్వాన్ని మాత్రమే. కుటుంబంలో, సమాజంలో వివక్షత లేకుండా చేయడం, ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల నిరంకుశ చర్యల నుండి భద్రత కల్పించడం, అదే మన భారత రాజ్యాంగం మనకు చేసిన వాగ్దానం. భారత స్వాతంత్ర్యోద్యమ విలువలను ప్రతిబింబించేది భారత రాజ్యాంగం మాత్రమే. పూలే కాలం తర్వాత పండిట్ రమా బాయి, ఆనందీ గోపాల్ లాంటి ప్రముఖులు వెలివేతలను, నిషేధాలను ప్రతిఘటించి సమానత్వ భావన కోసం పోరాడారు. ఆ తరువాత సరోజినీ నాయుడు నుండి అరుణా అసఫ్ అలీ, భికాజీ కామా, ఉషా మెహతా వరకు అనేకమంది మహిళలు జాతీయోద్యమ పోరాటంలో భాగస్వాములయ్యారు. వీరితో పాటు వేల సంఖ్యలో ఇతర మహిళలు, స్వాతంత్ర్య పోరాట వెలుగు రేఖలుగా మారేందుకు పితృస్వామిక దాస్య శృంఖలాలను తెగ్గొట్టారు. శతాబ్దాలుగా భారతదేశం, లింగ మరియు కుల వ్యవస్థ చేతిలో బందీ అయి ఉంది. దీనిని అధిగమించడానికి, అనేక మహిళా సంఘాలు అంకిత భావంతో సుదీర్ఘ పోరాటం చేస్తున్నాయి. వారు మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాలపై పోరాటం చేస్తున్నారు, ఫలితంగా సమాజంలో వారికి రెండో స్థానాన్ని ఇచ్చారు. మన సమాజంలో ఉన్న ఈ భయంకరమైన వ్యత్యాసాన్ని నిష్ణాతులైన న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలి. ఒకవైపు మనకు మనుధర్మ శాస్త్రం సమర్థించే పితృస్వామ్యం ఉండగా, మరోవైపు సమానత్వాన్ని సమర్థించే అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం ఉంది. లింగవరమైన న్యాయం కోసం భారతదేశం నడుస్తున్న తరుణంలో న్యాయవాదులు, న్యాయమూర్తులు, నాయకులు ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుంటారని ఆశిస్తున్నాను.

# రూపాయి క్షీణతను నివారించాలంటే..

ఇటీవల కాలంలో రూపాయి విలువ బాగా క్షీణిస్తోంది. ఇందువల్ల ఐటీ, ఫార్మా రంగాల్లో ఉన్న ఎగుమతిదార్లు విపరీతమైన లాభాలు గడిస్తున్నారు. అదేసమయంలో పెట్రోల్, వంటనూనెలు వంటి నిత్యావసరాలను దిగుమతి చేసుకోవడం వల్ల సామాన్య, మధ్య తరగతి జనాలు నానా యాతనా పడుతున్నారు. ద్రవ్యం విలువ పడిపోవడం దేశ కరెంట్ ఖాతా లోటు పెరిగిపోవడానికి దారితీస్తుంది. ద్రవ్యోల్బణం పెరిగి అధిక శాతం జనాభా కనీసావసరాలను తీర్చుకోలేక ఇబ్బందుల పాలవుతారు. ఇంత ఇబ్బందికరమైన రూపాయి విలువలో వచ్చే హెచ్చు తగ్గులకు అనేక అంతర్గత, బాహ్య పరిస్థితులు కారణాలుగా ఉన్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని భారతీయ కరెన్సీ క్షీణతను ఆర్‌బీఐ అదుపు చేయడానికి చర్యలు తీసుకోవాలి. గత కొన్ని నెలలుగా రూపాయి విలువ హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఇది 2022 జూలై 20 నాటికి డాలర్‌తో పోలిస్తే 80.05 రూపాయల కనిష్ఠానికి చేరుకుంది. 2022 ఆగస్టు 2కు 78.72 రూపాయలకు బలపడింది. ఇలా ఎందుకు జరుగుతోంది? రూపాయి విలువ పడిపోవడాన్ని రెండు రకాలుగా చెప్పు కోవచ్చు. రూపాయి విలువ తగ్గింపు వల్ల... అంటే ఇతర కరెన్సీలతో అధికారిక మారకపు రేటులో ఉద్దేశ పూర్వకంగా మన రూపాయిని తగ్గించడం (మూల్య హీనీకరణ) ఒకటి. ఇది 1949, 1966, 1991 సంవత్సరాలలో జరిగింది. డాలర్‌తో రూపాయి విలువ తగ్గడాన్ని సూచించే రూపాయి విలువ క్షీణత మరొ కటి. ఇది ఆర్థిక ఒడిదుడుకులవల్ల డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ బలహీనంగా మారిందని సూచిస్తుంది. రష్యా%--%ఉక్రెయిన్ యుద్ధం, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం, ఈక్విటీ అమ్మకాలు, డాలర్ తిరుగు ప్రవాహం, ద్రవ్య విధానాన్ని కఠినతరం చేయడానికి ఆర్‌బీఐ తీసు కున్న చర్యలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల కఠినతరం వంటి కారకాలు ఇప్పుడు రూపాయి విలువ పడిపోవడానికి ప్రధాన కారణాలు. బలహీన రూపాయి వల్ల సైద్ధాంతికంగా భారతదేశ ఎగుమతు లకు ప్రోత్సాహం లభిస్తుంది. భారతదేశానికి ప్రయాణం చౌకగా ఉంటుంది. స్థానిక పరిశ్రమ లాభపడవచ్చు, విదేశాలలో పని చేసే వారు తమ స్వదేశానికి డబ్బు పంపడం ద్వారా ఎక్కువ లాభం పొంద వచ్చు. కరెంట్ ఖాతా లోటు తగ్గే అవకాశం ఉంది. ఇక నష్టాల సంగతి కొస్తే... ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను రికార్డు స్థాయిలో ఎక్కువ కాలం కొనసాగించడాన్ని కష్టతరం చేస్తుంది. భారత్ తన దేశీయ చమురు అవసరాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. బలహీనమైన కరెన్సీ వల్ల దిగుమతి చేసుకున్న వంట నూనెల ధరలు మరింతగా పెరుగుతాయి. ఫలితంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగు తుంది. రూపాయి కొనుగోలు శక్తి పడిపోవడం వల్ల దేశం కరెంట్ ఖాతా లోటు విస్తరిస్తుంది. విదేశీ ప్రయాణాలకూ, విదేశీ విద్యార్జనకూ ఎక్కువ ఖర్చు అవుతుంది. విదేశీ రుణంపై వడ్డీ భారం పెరుగుతుంది. ఇప్పటి వరకు సంవత్సరానికి అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి దాదాపు 7 శాతం పడిపోయింది. ఓవర్–ది–కౌంటర్, డెరి వేటివ్స్ మార్కెట్‌లలో రూ. 80 మార్క్‌ను దాటింది. ఈ క్యాలెండర్ సంవత్సరం మూడో త్రైమాసికంలో డాలర్‌తో పోలిస్తే రూ. 82కి తగ్గుతుందని నోమురా సంస్థ అంచనా వేస్తోంది. ముడి చమురు ధరలు పుంజుకోవడం, డాలర్ తక్షణ కాలంలో సాపేక్షంగా బలంగా ఉంటుందనే అంచనాల మధ్య, 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూపాయి 81కి బలహీనపడవచ్చని భావిస్తున్నారు. సమీప కాలంలో రూపాయి ఒత్తిడికి లోనవుతుందని క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ సర్వీ సెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (క్రిసిల్) అంచనా వేసింది. అంతే కాకుండా వాణిజ్య లోటు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు వెనక్కి పోవడం, అమెరికా డాలర్ ఇండెక్స్ బలపడటం వంటి కారణాల వల్ల సమీప కాలంలో రూపాయి%--%డాలర్ మారకం అస్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. అమెరికా సెంట్రల్ బ్యాంక్ ఫెడ్ రేట్ల పెంపుదల, భౌగోళిక రాజకీయ అస్థిరతల మధ్య డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి బలహీనపడవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం రూపాయి విలువ బాగా పడిపోవడం ఆర్థిక వ్యవస్థలో కొన్ని పరిణామాలకు దారితీసింది. భారతదేశ ఫార్మసీ రంగం 2022 సంవత్సరంలో 22.5 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేసింది. ఈ కంపెనీలు అమెరికా నుండి అత్యధిక ఆదాయాన్ని పొందుతున్నాయి. నికర ఎగుమతిదారు అయిన వస్త్ర (టెక్స్ టైల్) పరిశ్రమ బలహీనమైన రూపాయి నుండి ప్రయోజనం పొందుతోంది. రత్నాలు, ఆభరణాల రంగం విషయానికొస్తే రూపాయి క్షీణత దాని యూనిట్లకు వ్యయ ప్రయోజనాన్ని ఇస్తోంది. ఐటీ సేవలు, సాంకేతిక పరిశ్రమ అమెరికా ఆదాయాలలో 50 శాతం వాటా కలిగి ఉన్నాయి కాబట్టి... క్షీణిస్తున్న రూపాయి అతిపెద్ద లాభాల్లో ఒకటిగా ఉంటుంది. రూపాయిలో ప్రతి 1 శాతం పతనానికీ వస్త్ర ఎగుమతులకు 0.25–0.5 శాతం లాభం పెరుగుతుంది. భారతదేశం తేయాకు(టీ) లాభాల ఎగుమతులు 5%--%10 శాతం పెరుగుతాయని అంచనా. సరఫరా కొరత కారణంగా పెరుగుతున్న వస్తువుల ధరలతో, ఎగుమతిదారులకు ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. ఇది వారి లాభాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదిలావుండగా, విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పటివరకు భారతీయ మార్కెట్ల నుండి 19 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకున్నారు. ముడి చమురు ఫ్యూచర్స్ ధరలో ఒక డాలర్ పెరుగుదలతో... భారత్ ముడి చమురు దిగుమతులు 1.703 మిలియన్ టన్నులు పెరిగాయని అంచనా. ప్రతి ఒక మిలియన్ టన్ను ముడి చమురు దిగుమతి... డాలర్‌ను మన రూపాయితో పోలిస్తే 0.266 బలపరుస్తుంది. జూలై 15తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు 7.5 బిలియన్లు తగ్గి 572.71 బిలియన్లకు పడిపోయాయి. ఇది 20 నెలల కనిష్ఠ స్థాయి. భారతదేశ కరెంట్ ఖాతా లోటు 2022లో జీడీపీలో 1.5 శాతం నుండి 3 శాతం వరకు పెరుగు తుందని అంచనా. అమెరికా డాలర్‌తో పోలిస్తే అనేక కరెన్సీలు హెచ్చుతగ్గులకు లోనయ్యాయి. ఫలితంగా, భారతదేశంతో సహా వివిధ వర్ధమాన ఆర్థిక వ్యవస్థల నుండి విదేశీ మూలధన ప్రవాహం జరుగుతోంది. వారి దేశీయ కరెన్సీలపై ఒత్తిడి పెరిగింది.

### బహుజనుల కొరకు పోరాడుతున్న...

# మాస్టర్ కీ (అంబేద్కర్ టివి) ఛానల్ కు చేయూత నివ్వండి

(మొదటి పేజీ తరువాయి)











బహుజనులందరూ చేయూత నివ్వాలని అన్నారు. స్నేహ సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**అంబేద్కర్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ జె బి రాజు మాట్లాడుతూ...**

రాందాస్ అథవాలే ఒక్క దళితులకే కాక బహుజనులందరికీ నాయకుడన్నారు. బహుజనుల హక్కుల కొరకు ఆయన పోరాడారన్నారు బహుముఖ ప్రజ్ఞాశాలి అథవాలే అని సినిమా లలో, నాటక రంగంలో కూడా ఆయన గొప్ప ప్రతిభ ను చూపారన్నారు. ఆయన చాలా అకాడమీ లను స్థాపించారన్నారు .18 సంస్థల కలయికగా ఏర్పడిన స్నేహ సంస్థల నుండి వచ్చినవే స్నేహ, మాస్టర్ కీ ఛానల్, ప్రజాపాలన దిన పత్రికలన్నారు . అంబేద్కర్ ఆశయాలతో ఏర్పడిన మొదటి ఛానల్ మాస్టర్ కీ అన్నారు. ప్రస్తుతం మీడియా మొత్తం అగ్ర కుల ఆధిపత్యం లో ఉందని, శివ భాగ్యారావు ఉన్నత ఉద్యోగం వదులుకుని ముందుకు వచ్చి బహుజనుల కొరకు స్థాపించిన సంస్థలను అభివృద్ధి చేసుకునే బాధ్యత బహుజనులదే అన్నారు. శాటిలైట్ ఛానల్ గా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో షేర్ మార్కెట్ రంగంలోకి వెళ్ళారన్నారు. ఈ సందర్బంగా మాస్టర్ కీ ఛానల్ షేర్ లను విడుదల చేసిన కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

**స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ....**

స్నేహ టివి 6వసంతాలు, ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక 9 వసంతాలు, మాస్టర్ కీ (అంబేద్కర్ టివి ) ఛానల్ 3 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా జరుగుతున్న వార్షికోత్సవాలలో మాస్టర్ కీ ఛానల్ షేర్ లను విడుదల చేసిన కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మధ్యనే ఎన్నికైన మాస్టర్ కీ ఛానల్ డిప్యూటీ చైర్మన్ లు నేరెళ్ల కోటేశ్వరరావు, భిక్షమయ్య, గూడూరి సీతామహాలక్ష్మి, గురజాల శ్రీనివాస్ రావు లను సభికులకు పరిచయం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 7 కులాల నుండి డిప్యూటీ చైర్మన్ లను నామినేట్ చేస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏ ఒక్క ఛానల్ కూడా బహుజనుల సమస్యలను చూపించింది లేదని, బహుజనుల వార్తలు ప్రసారం చేస్తున్న మీడియా లేదన్నారు. బహుజనుల ఛానల్ గా వికేంద్రీకరణ పద్దతిలో ప్రతీ నియోజకవర్గం నకు ఒకరిని యజమానిని చేస్తూ, బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ (అంబేద్కర్ టివి ) అన్నారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలన్న గొప్ప ఆలోచన బహుజన ఛానల్ ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతీ ఒక్కరూ బహుజనులే అన్నారు. ఛానల్ లో షేర్ ల ద్వారా భాగస్వాములు అవుతున్న ప్రతీ ఒక్కరికి 5 సంవత్సరాల తరువాత వారి షేర్ విలువ రెట్టింపు ఇస్తామన్నారు. ఈ 20 సంవత్సరాలనుండి 17 లక్షల మంది చిన్నారుల చదువులకు చేయూత అందించామన్నారు. అంబేద్కర్ ఫిలాసఫీ నే స్నేహ సంస్థల ఆశయం అని అన్నారు. బహుజనులు అందరు మాస్టర్ కీ ఛానల్ కు యజమానులు కావాలన్నారు. అంబేద్కర్ ను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా ఈ రోజే నామినేట్ చేశారని ఆ శుభ సందర్బంగానే ఈ రోజు మాస్టర్ కీ ఛానల్ షేర్ లను విడుదల చేస్తున్నామన్నారు. ఈ సందర్బంగా కేంద్ర మంత్రి ని ఘనంగా సన్మానించి, ఛానల్ డైరెక్టర్ లతో కేక్ కట్ చేయించారు. ఛానల్ కంటెంట్ ఓనర్ లకు మెమెంటో లు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు 2 లక్షల రూపాయలతో,కటికల రవి కుమార్ లక్ష రూపాయలు, భూపతి రావు లక్ష రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ పి ఐ పార్టీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. వెంకట స్వామి,రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పి. శివ నాగేశ్వరరావు,కర్ణాటక రాష్ట్ర స్నేహ క్లబ్ చైర్మన్ ఎం. లింగమయ్య ,ఆర్ ఎల్ జె పి తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఇనుగాల భీమారావు మరియు మాస్టర్ కి ఛానల్ డైరెక్టర్ లు ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు, డాక్టర్ పరమ శివన్, కుసుమ భోగరాజు, నేరెళ్ల సత్యనారాయణ , ఎస్ రామకృష్ణ, కెన్ని బాబు లతో పాటు గొల్లపల్లి దయాకర్ రెండు తెలుగు రాష్ట్రాల ఆర్ పి ఐ పార్టీ నాయకులు, గడ్డం ఝాన్సీ , డి.అరుణ , స్కైలాబ్ బాబు , రవి కిరణ్,ప్రభాకర్,హాజమ్మ , డా.బి.రమేష్ , వహీద్ ,ప్రసాద్ రాజకుమార్, డి.రమేష్ , శశిశ్రీ , రాజా శేఖర్ , నల్ల బాబు, పరంధాములు , గంట మల్లేష్ , రాజేశ్వర్ రావు, రాజేందర్ , ప్రభాకర్ , వంకుడోతూ సైదా , మిస్ . రోజీ ,రాం సింగ్ , శ్రీనివాస్ యాదవ్ , రమణ , వశపాక నర్సింహా , అవిలయ్య , కె.శ్రీనివాసరావు , రెడ్డి మల్క పార్వతి , కెడి.రమేష్ , కొంగల ప్రజ్యోత కుమార్ , బెల్లం మాధవి , బోట్ల అబ్బయ్య , రామలక్ష్మి , రాధా కృష్ణ , రమేష్ .ప్రేమ్ కుమార్ , నాగార్జున , ప్రకాష్ రాథోడ్ , టి.మస్తానీ ఉషా రాణి , అంబేద్కర్ టివి కంటెంట్ ఓనర్ లు సంధ్య, పద్మ శర్మ , పి ఎం రాజు, శ్రీధర్, సుభాష్ చంద్ర బోస్, రమాదేవి, వెంకట లక్ష్మి, యు. శ్రీనివాస్ రావు, స్వరూప రాణి, జెస్సి డెన్ని, ఫ్రాంక్లిన్, పెద్దపల్లి అప్పారావు, పార్వతి, వరప్రసాద్, భూపతి రావు, మ్యాక్స్ సిఈవో అల్లాడి పున్నారావులతో పాటు పెద్ద ఎత్తున బహుజన నాయకులు పాల్గొన్నారు...






















## ఆదర్శ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు: ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్ట్ 29 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భారత హాకీ దిగ్గజం మేజర్ ద్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ద్యాన్ చంద్ సేవలు కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సుమన్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ 29 ఆగస్టు ప్రజా పాలన ప్రతినిధి :ఆర్ కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్. టి. ఆర్ ఆడిటరియం, నాంపల్లి లో విశ్వావిద్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగిందిసంస్థ చైర్మన్ డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ తన నటనతో ఎంతో మంది హృయాలు దోచుకున్న మా అభిమాన హీరో జన్మదిన వేడుకలు కార్యక్రమం చెయ్యటం చాలా సంతోషం గా ఉందనిఅన్నారు ,ఈ సందర్బంగా భరత నాట్యం, కూచిపూడి, పెరిణి మొదలగు నాట్య ప్రదర్శన లు, వివిధ రంగాలల్లో విశేష సేవ చేసిన ప్రతిభా మూర్తులకు స్వర్ణ కంకణం తో సత్కరించడం నా అదృష్టం గా భావిస్తున్నాను, టూరిజం చెర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు రంజిత్ తరచూ చేస్తుంటారు,ప్రతి ప్రోగ్రాం లో కొత్త కొత్తహొ అంశాలను జోడించి కళాకారులకు ఎన్నో అవార్డులు, సన్మానాలు, సత్కారాలు చెయ్యటం ఆయనకే సాటి, ఇలాంటి కార్యక్రమాలకు ఇంకా చెయ్యాలని అభినందనలు తెలిపారు, సినీ నటులు సుమన్ మంచి నడవడిక గల హీరో ఆయన జన్మదినం సందర్బంగా ఈ కార్యక్రమం చెయ్యటం కళాకారులకు తగిన గౌరవం ఇవ్వటమే అవుతుంది, కళా కారులకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని అన్నారు. విశ్రాంత జడ్జి బూర్గుల మధుసూదన్ మాట్లాడుతూ ఈ సంస్థ తరపున అనేక కార్యక్రమం చేస్తుంటాడు డాక్టర్ రంజిత్ ఆయన్ని అభినందించాలి. దైవజ్ఞ శర్మ మాట్లాడుతు రంజిత్ కష్టం లోను సుఖం లోను ఎప్పుడు నవ్వుతూఉంటాడు,నాట్య ప్రదర్శనలు బాగావున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు గా లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి అద్భుతం గా నిర్వహించడం జరిగింది



కార్యక్రమం లో ఎస్. రామచంద్ర రావు,నటి మా అసోసియేషన్ ఇ. సి మెంబర్ పూజిత, సినీ నటుడు గౌతమ్ రాజు,ఆలీఖాన్,చందు ఆంజనేయులు (ప్రిన్సిపాల్ ),లక్ష్మి స్వరాజ్యం,లెనిన్ పవన్, ఇంకా నాట్య గురువులు, మంత్రి కాంతారావు,కె. సాయి గీత,జయలక్ష్మి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు,అనంతరం కేక్ కట్ చేసిన తర్వాత కార్యక్రమం ముగిసింది

## రాయికల్ మండలంలో కొత్తగా వచ్చిన ఆసరా పెన్షన్ కార్డులను అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్



రాయికల్, ఆగస్టు 29 (ప్రజా పాలనా ప్రతినిధి):రాయికల్ మండలం సింగారావు పెట్,శ్రీరామ్ నగర్,కిష్టం పెట్,అల్లి పూర్,కురుమ పల్లి గ్రామాల్లో నూతనంగా మంజూరైన 217 ఆసరా పెన్షన్ కార్డ్ లను లబ్ధిదారులకు అందజేసి,27మందికి5లక్షల 50వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను,ముగ్గురు ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అధికారులు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా సాగిన అనిరుద్ రెడ్డి పాదయాత్ర



ప్రజా పాలన 29 నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు హమీద్ మహేక్ యన్మన్ గండ్ల గ్రామ అధ్యక్షులు కోస్గి. రాజు ఇప్పటూరు గ్రామ అధ్యక్షులు బెస్త సూరి హాజీలాపూర్ గ్రామ అధ్యక్షులు శేఖర్ తీగలపల్లి మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది జనంపల్లి అనిరుద్ధి యాత్రలో భాగంగా మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు. ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున పాదయాత్ర విజయవంతం చేశారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9866027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |


## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రెండోసారి మడుపల్లి లక్ష్మణ్ ఎన్నిక



మధిర ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుఅఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మద్దెలకు చెందిన మడుపల్లి లక్ష్మణ్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈనెల 26 27 తేదీల్లో కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో భాగంగా కొత్తకమిటి లో లక్ష్మణ్ కు తిరిగి అవకాశం కల్పించారు. 2015 లో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం తీసుకొని 2015నుంచి 16 వరకు మధిర డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. 2016 సంవత్సరంలో మధిర రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన మూడు రోజులు పాటు నిరవధిక నిహార దీక్షలో అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆదేశాల మేరకు దీక్షలో పాల్గొన్నారు. 2016లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా. జిల్లా పునర్విభజనలో భాగంగా జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ తొలిసారి 2017 సంవత్సరంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 2018లో ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికవ్వటం జరిగింది. అనంతరం 2018 సెప్టెంబర్ లో రంగారెడ్డి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, డిసెంబర్ 2021 లో ఖమ్మంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 26వ మహాసభల్లో రెండోసారి ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీకి తోటి కౌన్సిల్ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యారంగ సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తానని ఏఐఎస్ఎఫ్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతానని ఆయన అన్నారు. ఈ ఎన్నిక పట్ల సిపిఐ పార్టీ జిల్లా మండల నాయకులు ప్రజాసంఘ బాధ్యులు పలువురు అభినందనలు తెలియజేశారు.

## వడ్డెర బంధును ప్రకటించి, వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలి



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి :వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. సోమవారం ఇబ్రహీంపట్నం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథి గా చేతివృత్తిదారుల రాష్ట్ర నాయకులు పైళ్ల.ఆశయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు.విఘ్నేశ్ మాట్లాడుతూ దేశాన్నికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న కానీ వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ మారలేదన్నారు. రాష్ట్ర జనాభాలో 30 లక్షలు ఉన్న కానీ అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, సమాజంలో తమ బతుకులను గడుపుతున్నారు. దళిత బందు మాదిరిగా వడ్డెర బందు ను ప్రకటించాలన్నాలన్నారు. వడ్డెర వృత్తిదారుల డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గట్టలపైన, కార్వీలపైన పూర్తి హాక్కులు వడ్డెరలకే ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం కాట్రాక్టుపనులలో 30 శాతం రిజర్వేజర్లులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజక వర్గం కేంద్రంలో ఒక ఆశ్రమ పాఠశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి వడ్డెర వృత్తిదారులకు 3000 వేల రూపాయాల పీంఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. చేతివృత్తిదారుల సన్వయ కమిటి రాష్ట్ర నాయకులు పైళ్ల.ఆశయ్య గారి ఆధ్యర్వంలో ఈ ఎన్నిక జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా కుంచం.వెంకటకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు గా ఇడగోట్టి. సాయిలు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గా పల్లపు.విఘ్నేశ్, రాష్ట్ర సోషల్ మిడియా కన్వీనర్ గా దేరంగుల. సోషల్ మిడియా కో కన్వనర్ గా వల్లపు.ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గా గుంజె.బాల్ రాజ్ ఎల్ బి నగర్, కొడదల.శ్రీను, దండుగుల.బాలయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా ఇరుగదిండ్ల.కుర్మయ్య వనపర్తి, గోగుల.రాజు, అలకుంట.యాకయ్య, రాష్ట్ర 24 మంది తో వేయడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు**



మేడిపల్లి, ఆగస్టు29 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మున్సిపల్ అధికారులకు సూచించారు. పాఠశాలలో శానిటేషన్, మరియు వుడిపోయిన టైల్స్ పలు సమస్యల పైన స్కూల్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించి, వారికి పలు సమస్యలు వివరించారు. జిహెచ్ఎంసి అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ నాగేందర్, శానిటేషన్ డిఈ చందన స్పందిస్తూ సమస్యలు రాకుండా చూస్తామని, ఉన్న సమస్యలు తొందరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, మరియు రామంతపూర్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, చెక్కులను విడుదల చేయాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్ట29 (ప్రజాపాలన, ప్రతినిధి) : గత సంవత్సర కాలం నుండి పెండింగులో ఉన్న షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను తక్షణమే విడుదల చేసి పేదలను ఆదుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పథకానికి నిధుల కొరత ఏర్పడి గత ఏడాది నుండి చెక్కులు రాకపోవడంతో చెక్కుల కొరకు ఆర్డిఓ, తహసిల్దార్ల, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెళ్లీడుకొచ్చిన ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసాను కల్పించుట కొరకు తెచ్చిన ఈ పథకాన్ని నిద్ర కొరతతో నీరు కార్చకుండా ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని పేదలకు చెక్కులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు29 (ప్రజాపాలన, ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ కు సంఘం జిల్లా నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ సంఘం అనేక పోరాటాలు చేస్తుందన్నారు. జర్నలిస్టులు అనేక సమస్యల తో సతమతం అవుతున్నారని ప్రభుత్వాలు మాత్రం జర్నలిస్టుల సంక్షేమం విస్మరిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమం కొరకై ప్రభుత్వం ప్రకటించిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయం జర్నలిస్టులకు వేదికగా నిలుస్తూ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా కేంద్రంలో యూనియన్ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, నాయకులు సంపత్ కుమార్, సదానంద్, తిరుమల చారి, ప్రకాష్ గౌడ్, అడప సతీష్, సురేష్ చారి, దేవునూరి రమేష్, వారణాసి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ గాంధీ సహకారంతో డివిజన్ మరింత అభివృద్ధి: కార్పొరేటర్ ఉప్పలపాటి



శేరిలింగంపల్లి -ప్రజా పాలన/ఆగస్ట్ 22 :శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గాంధీ సహకారంతో డివిజన్ అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తూ, దశలవారగా స్థానికంగా నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ చిరంజీవి నగర్ కాలనీలో పలు సమస్యలపై అలాగే డివిజన్ లో చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీ వాసులతో కలసి పాదాయాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ చిరంజీవి నగర్ కాలనీ అభివృధి కృషి చేస్తామని కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. నిరంతరం కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులు, రోడ్లు డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తున్నామని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. డివిజన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నడిమింటి కృష్ణ, రమేష్, బీమాయ్యా, రాంచందర్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, సిద్ధరెడ్డి, గంగారాం శ్రీనివాస్, నజీర్, నవీన్, నితిన్, విజయ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


## రాఘవేంద్ర లిటిల్ హన్స్ హైస్కూల్లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు



జన్నారం, ఆగస్టు 29, ప్రజాపాలన: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ హైస్కూల్ లో సోమవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు., ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతుల జన్మాదినమైన (1863-1940) ఆగస్టు 29 వ తేదీని తెలుగు భాష దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణిస్తున్నదని తెలిపారు. అదేవిధంగా ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 19 జయంతి సందర్భంగా రాఘవేంద్ర లిటిల్ హన్స్ హైస్కూల్ ఆవరణలో జాతీయ క్రీడా దినోత్సవం ను జ్యోతి వెలిగించి ఘనంగా నిర్వహించడం జరిగినది. భారతీయ సుప్రసిద్ధ హాకీ ఆటగాడు ధ్యాన్ చంద్, హకీ క్రీడల్లో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారులలో ఒకరు మూడు సార్లు వరుసగా ఒలంపిక్ క్రీడల్లో (1928, 1932, 1936 వరుసగా బంగారు పతకాలు సాదించిన పెట్టిన ధ్యాన్ చంద్ ని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యాక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

"ఎలుగందుల హాస్టల్ కరీంనగర్ - వేములవాడ - సిరిసిల్ల రోడ్డు మీద ఉంది. అట్లా పోయే ప్రతి అధికారీ ఆ హాస్టల్‌కు వచ్చి ఏదో ఒకటి చేసి పోతుంటరు. జాగ్రత్త" అన్నడు సాయన్న చాయ్ తాగుతూ.

**రాత్రి డ్యూటీ:**

అలా చీకటి పడుతుండగా చాయ్ం తాగి, సైకిల్‌మీద ఎలుగందుల బయలుదేరాను. ఇంటికి చేరేసరికి రాత్రి 8 అవుతున్నది. కాళ్లు చేతులు కడుక్కొని సైకిల్‌మీదనే హాస్టల్‌కు వెళ్లాను. విద్యార్థులు కాస్త అల్లరి చేస్తున్నారు. కొందరు చదువుకుంటున్నారు. నా రాకతో నిశబ్దంగా పుస్తకాలు పట్టారు. అప్పటికి వాచ్‌మెన్ ఒక్కడే ఉన్నాడు. ఆఫీసు రూం తాళం తీయకుండా, బయటనే స్టూలుమీద కొంచెంసేపు కూర్చొని ఇంటి ఓనర్ పెద్దాయనతో కాసేపు మాట్లాడి, ఇంటికి బయలుదేరాను.

అప్పటికి రాత్రి 9 అవుతున్నది. పాణిని నిద్రబుచ్చుతూ, శ్యామల కూడా నిద్రలోకి జారుకున్నట్టుంది. పాపమ్మ పెద్ద దర్వాజ తలుపు గొళ్లెం పెట్టి బేడం వేసినట్టుంది. పెద్ద దర్వాజు వెనుక మూడంచెల వెడల్పుతో గజంన్నర పొడుగుతో గోడలోకి వెళ్లేటట్టు పెట్టే, సందుచూసి తలుపులకు అడ్డంగా పెట్టి, ఆ గోడకు, ఈ గోడకు పెట్టి లాక్ చేస్తుంది పాపమ్మ. సైకిల్ బెల్లు విని, నా పిలుపు విని తలుపులు తీసింది పాపమ్మ. గింత రాత్రిదాకా ఏం చేస్తున్నవు కొడుకా, శ్యామల నీకోసం చూసి చూసి నిద్రపాయె, తెల్లారి లేసిన్నుంచి రాత్రిదాకా డూటీయేనా! అంటూ పరామర్శించింది పాపమ్మ.

పాపమ్మ అన్న మాట నిజమే. పొద్దున ఆరు గంటలకు లేచి, తొమ్మిది, తొమ్మిదిన్నర దాకా ఉండి ఇంటికి రావడం, మళ్లీ విద్యార్థులకు భోజనం పెట్టే సమయానికి వెళ్ళి భోజనం పెట్టించడం, స్కూలుకు వెళ్లి బడికి పోతున్నారో, లేదో చూసుకోవడం, టీచర్‌తో ముచ్చటించడం, కరీముద్దీన్ కిరాణా షాపులో సామాను ఇప్పించడం, ఇంటికి కూడా కొత్త సామాను తీసుకోవడం, సాయంత్రం ఐదున్నరకు హాస్టల్‌కు వెళ్లడం, పిల్లలందరు తిని, చదువుకుని పడుకునేదాక ఉండి తొమ్మిదింటికి ఇంటికి చేరడం. ఇది డూటీ. మధ్యలో ఇంటికి వచ్చి భోజనం చేయడం, మధ్యాహ్నం కాస్త విశ్రాంతి తీసుకోవడం. పెద్దగా సమయం మిగిలేది కాదు.

అలికిడికి శ్యామల లేచింది. అన్నం ఒడ్డించింది. తిని అలా ఒరిగాను.

* * *

ఎలుగందుల నుండి గంగాధర పంచాయితీ సమితికి వెళ్లి బిల్లులు పాస్ చేయించుకోవాల్సి వచ్చేది. కొంతకాలం తర్వాత ఆ పద్ధతి మార్చి కరీంనగర్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ప్రత్యేక పర్యవేక్షణలో ఆయనే బిల్లులు పాస్ చేసేవారు.

నన్ను అపాయింట్ చేసిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డి. బాలకిషన్‌రావుగారు బిల్లు పాస్ చేసేటప్పుడు పిలిచాడు.

"మీ ఎలుగందులలో నెయ్యి చాలా బాగుంటుందట ఒక తక్కెడు (పద్నాలుగు వందల గ్రాములు) కొనిపెట్టు" అన్నాడు.

ఉత్సాహంగా "సరే సార్" అన్నాను.

బిల్లులను బుచ్చన్న సారు గానీ, చిన్న ప్రభాకర్ గానీ చూసి నోట్ ఫైల్ రాసి ఆఫీసర్‌కు ఫైల్ పెట్టేవారు. సురేష్ ట్రైబల్ డిపార్ట్‌మెంట్ బిల్లులు చూసేవాడు. బుచ్చన్న సారు మూడడుగులే ఉంటాడు. చాలా మంచి వ్యక్తి. చాలా విషయాలు చెప్తుంటాడు. చిన్న ప్రభాకర్ పది రూపాయలు చేతిలో పడేదాక బిల్లులు ప్రాసెస్ చేసేవాడు కాదు. బుచ్చన్నకు పెళ్లి కాలేదు. బుచ్చన్న ఇస్తే తీసుకునేవాడు, లేకపోతే లేదు. ఎలుగందులలో మూడు నెలలు గడిచాయి. చాలామంది పరిచయ మయ్యారు. కొందరు స్నేహితులయ్యారు. శంకరయ్యగారు పులి మేక గింజల ఆట, చదరంగం ఆటతో బాగా దోస్తాని కుదిరింది. పక్కింటి హరన్న కిరాణా షాపు ఇంట్లో నడిపేవాడు. పాపమ్మ రోజూ రాట్నం ఒడికేది. చంద్రమ్మ పాలు అమ్ముతుండేది. చంద్రమ్మ కొడుకు ఆ తర్వాత సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో చేరి వాచ్‌మెన్‌గా పనిచేస్తూ జిల్లా సంఘ నాయకుడుగా వెలుగొందాడు.

పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. హాస్టల్ నుండి లక్ష్మీపతి, రాజమల్లయ్య తదితరులు ఐదారుగురు మాత్రమే 1976 మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసినట్టు గుర్తు. రాజమల్లయ్య మాజీ ఎంపి ఎం. సత్యనారాయణరావు శిష్యుడిగా కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడుగా ఎదిగాడు. లక్ష్మీపతి విషయం తెలియదు.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఘనంగా భట్టి తనయుడి జన్మదిన వేడుకలు



మధిర రూరల్ ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుమధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని ప్రథమ పుత్రుడు యువ నాయకుడు మల్లు లిసూర్య విక్రమాదిత్యలి జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి పాల్గొని పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణా గుప్త బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కౌన్సిలర్ కోన దని కుమార్ మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ టౌన్ మైనారిటీ అద్యక్షులు షేక్ జహంగీర్ మండల ఐఐటిసి అధ్యక్షులు కొరంపల్లి చంటి సేవాదళ్ అధ్యక్షులు ఆదురి శ్రీనివాస్ మగం ప్రసాద్ తోట సాయి శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు పొచేపల్లి సురేష్ కోట చంటి బానవత్ సాయి కృష్ణ కోట నాగ చింతల చిన్న కోట ప్రశాంత్ షేక్ నగుల్ మీరా షేక్ లాయర్ తదితరులు పాల్గొన్నారు

## అనంత రామిరెడ్డి దశ దిన కర్మ కు హాజరైన టిఆర్ఎస్ నాయకులు



ఎర్రుపాలెం ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలంమీనవోలు గ్రామంలో సోమవారం నాడు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి తండ్రి ప్రముఖ స్వతంత్ర కుడుముల అనంతరామిరెడ్డి దశదిన ఖర్మకు హాజరై ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతాపాన్ని తెలియజేసిన మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీ చావా రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు మండల ఎంపిపి దేవరకొండ శిరీష ,వైస్ ఎంపీపీ సురనేని రామ కోటేశ్వరరావు స్థానిక ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున్ రెడ్డి శఖునవీడు సర్పంచ్ ఎర్రమల భాస్కర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ , శీలం అక్కమ్మ , మండల యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకొండ చిరంజీవి ,గొల్లపూడి యాకోబు , ఎస్సీ సెల్ ఇనుపనూరి భాస్కర్ ,తోటపల్లి బాలరాజు , సగ్గుర్తి వెంకట్ రత్నం , ముఖ్య నాయకులు పాల్గొని ఘనంగా పూలు తల్లి నివాళులర్పించారు

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శివాలయంలో అన్నదానం



మధిర రూరల్ ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుసీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల కుమారుడు మల్లు విక్రమాదిత్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు మున్సిపాలిటీ పరిధిలో శివాలయంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు విక్రమాదిత్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోన ధని కుమార్ పారుపల్లి విజయ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కోరం పల్లి చంటి డేవిడ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి కొలనును శుభ్రం చేయండి: కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, ఆగస్టు29 (ప్రజాపాలన ప్రతినిధి):గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణనాధుల నిమజ్జనానికి ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే శుభ్రం చేసి అందుబాటులోకి తేవాలని స్థానిక కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. సోమవారం కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు. కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటిని నింపి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈ వసంత, బాకారం లక్ష్మణ్, వెంకట్ రెడ్డి ,రమణ ,లింగంపల్లి రామకృష్ణ ,దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి ,ఆల్వాల్ భాస్కర్ ,రామ్ రెడ్డి ,జనగామ రామకృష్ణ ,తెల్కల రామ్ రెడ్డి ,పంగ దుర్గ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, ఆగస్టు 29 ( ప్రజాపాలన ప్రతినిధి): హాకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ ఖిలా లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాటశాల అధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించినారు. అనంతరం మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాటశాల లో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే పాటశాలలో భోజనం, ఇతర సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు బీసీ ఎస్సీ మైనార్టీ గిరిజన విద్యార్థులు కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య బోధన భోజన వసతి కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మంది ముస్లిం మైనార్టీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నేడు జగిత్యాల ప్రముఖ కట్టడం కిలాలో క్రీడా పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అనుమతితో ఏలాంటి నష్టం వాటిల్లకుండా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేందర్, మైనార్టీ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్ కుస్రు హాజారీ, ఇతేమద్ధ్, కమాల్, జావేద్, పట్వారీ ముజాహిద్, గౌస్, నాహిద్, మోహన్, గంగాధర్, పాటశాలపిఈటిలు, వార్డెన్లు, అధ్యాపకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



జన్నారం, ఆగస్టు 29, ప్రజాపాలన: ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య మండలంలో విషాదాన్ని చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన జక్కుల అంజిత్ 21 సం,లు హైదారాబాదులోని గాయత్రి విద్యాసంస్థలో ఇంటర్ చదివాడు. ఎంసెట్ కౌన్సెలింగ్ కోసం ధృవపత్రలు ఇమ్మని అడగగా, పూర్తి పీజు డబ్బులు చెల్లిస్తేనే ధృవపత్రలు ఇస్తామని చెప్పారు. అ సమయానికి ఇంట్లో డబ్బులు చెల్లించని పరిస్థితి. ఎంసెట్ కౌన్సెలింగ్ తప్పు తానన్న మనస్థాపంతో (ఆందోళనతో) పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిగా ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

## ఆపద తెలిస్తే ఆదుకునే బాంధవుడు అనిరుడ్ రెడ్డి



ప్రజా పాలన నవాబు పేట్ యన్మన్ గండ్ల గ్రామంలో శనివారం కోస్గి అంజమ్మ గారు అనర్యోగ్యం కారణం చేత మరణించడం జరిగింది ఆవిషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆపదలో వున్నావారికీ సహాయం చేయడంలో అందరికంటే ముందు వుండే మంచి మనసున్న మన రంగారెడ్డీగూడ ముద్దు బిడ్డ జడ్ చర్ల నియోజకవర్గనికి కాబోయే ఎమ్మెల్యే జనంపల్లి అనిరుడ్ రెడ్డి చెప్పడం జరిగింది చెప్పిన మరుక్షణమే తన వంతు సహాయంగ ఆ కుటుంబనికి 5000రూ హారితిక సహాయం ఇవ్వడం అట్టి హార్ధిక సహాయని యన్మన్ గండ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి. రాజు నవాబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు హమీద్ మహేక్ గ్రామ ఉప అధ్యక్షులు చెలిమే లక్ష్మినారాయణ సింగల్ విండో డైరెక్టర్ నర్సిములు రామస్వామి రాజు శివ మల్లేష్ తదితరుల చేతులమీదుగా అంజమ్మ గారి కూతురు అల్లుడికి ఇవ్వడం జరిగింది అలాగే అంజమ్మ గారి కుటుంబ సభ్యులు అనిరుడ్ రెడ్డి కృతజ్ఞతలు తెలపడం జరిగింది

## వరద ముంపు ప్రాంతాలను కేసీఆర్ సందర్శించాలి

**దుంపల రంజిత్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



మంచిర్యాల టౌన్, ఆగష్టు 29, ప్రజాపాలన ముఖ్యమంత్రి కెసిఆర్ మంచిర్యాల ముంపు ప్రాంతాలను సందర్శించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బారీవర్షాల వల్ల వరదలు వచ్చి ముంపుకు గురైన కాలనీలలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల ముంపు ప్రాంతాలన్నింటిని సందర్శించాలని, సర్వం కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.2000 వేల కోట్లు మంచిర్యాలకు ప్రకటించాలన్నారు. బాలాజీ నగర్ లో వరద ముంపు కారణంగా సర్వం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నా బాధిత మహిళ కుటుంబానికి తక్షణమే 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ట్రైసన్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణ అదనపు ఎస్ఐగా స్వప్న



మధిర ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర పట్టణ అదనపు ఎస్సైగా లిగంజి స్వప్నలి ను నియమిస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు నూతనంగా నియమితు రా లైన స్వప్న సోమవారం వీధుల్లో చేరారు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒడ్డు బోయిన మురళి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమె 2018 సబ్ ఇన్స్పెక్టర్ బ్యాచ్కు చెందిన వారు. విధుల్లో చేరిన అదనపు ఎస్ఐ స్వప్నను పట్టణ ఎస్ఐ సోమ సతీష్ కుమార్ సిబ్బంది అభినందించారు.

## విద్యుత్ శాఖ మామునూరు సెక్షన్ ఏఈ ఆర్ శ్రీనివాస్ నియామకం



ఎర్రుపాలెం ఆగస్టు 29 ప్రజా పాలన ప్రతినిధి ఎరుపాలెం మండలం మామునూరు విద్యుత్ శాఖ ఏఈ ఆర్ శ్రీనివాస్ జాయినింగ్ రిపోర్ట్ తీసుకున్న బాధ్యత నిర్వహించడానికి సోమవారం నాడు విద్యుత్ శాఖ మామునూరు సెక్షన్ కు ఏఈగా ఆర్ శ్రీనివాసరావు మధిర సబ్ డివిజన్ ఏడిఈ సిహెచ్ సుధాకర్ రావు తన యొక్క జాయినింగ్ రిపోర్ట్ అందజేసి సెక్షన్ బాధ్యతలు స్వీకరించారు. మామునూరు సెక్షన్ ఏర్పడిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయిలో ఏఈగా నియమితులైన ఆర్ శ్రీనివాసరావు ని మధిర విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సిహెచ్ ప్రభాకర్ రావు , కొత్తగూడెం భద్రాద్రి జిల్లా హెచ్ టి సర్వీసుల సెక్షన్ ఏడీఈ రాంబాబు మరియు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ సిబ్బంది అందరూ అభినందించారు.

